# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ.01-03-2018.

## టూటౌన్ జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలనీ నందు కార్డన్ & సెర్చ్

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై మరియు వివిధ పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లుగా ఉన్న వ్యక్తులకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డన్& సెర్చ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు ఈ పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిచాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారం ఉంటే వెంటనే పోలీసువారికి తెలియజేసి తమ వంతు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ది.01.03.2018వ తేది తెల్లవారు జామున టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీ నందు పోలీస్ సిబ్బంది టీములుగా ఏర్పడి కార్డన్ & సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది. **ఈ క్రమంలో ఐరిస్‌తో తనిఖీలు నిర్వహించడం ద్వారా మొత్తం 262 మందిని తనిఖీలు చేయగా వారిలో 20 మంది నేరచరిత్ర గల పాత నేరస్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిది, వారిలో లా అండ్ ఆర్డర్ సస్పెక్ట్ ఒకరు వున్నారు మరియు ఎటువంటి రికార్డు లేని 3 మోటారు సైకిల్‌ను, 2 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.**

మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి శాంతి భద్రతలు, ప్రజల భద్రతను మరింత పెంపొందిస్తామని తెలియజేస్తున్నాము. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున చైతన్యవంతులైన విజయవాడ నగర ప్రజలు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అవగాహనతో గ్రహించి సహకరించగలరని కోరుతున్నాము.

టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీ నందు కార్డన్& సెర్చ్ నిర్వహించగా విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్‌గారి పర్యావేక్షణలో ఏసిపిలు గుణ్ణం రామకృష్ణ, మగ్‌బుల్ గారు, ఇన్‌స్పెక్టర్స్-5, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది-120 మంది పాల్గొన్నారు.

--xx--